వ్రాసిపోయినవి తనకుమిత్రుఁడై మంత్రియై భర్తయును రెండవగురువ ను వన్నెదెచ్చినతనబహిఃప్రాణముపోయినప్పుడామె మనస్థితి యెట్లుండ ఆమెజీవయాత్రకునిజమయినమార్గదర్శియగు ప్రాణనాయకుఁడుపోయి రువాత నామెకు సుఖమెక్కడ సంతోషమెక్కడ? అట్టిదుఃఖమామె ణమునుగూడ నత్తుకొనిపోయినను నామెవగవకుండును గదా? అతని తగూడ నామెహిందూస్త్రీవలెనే వైధవ్యదశననుభవించుచు తన యందలి భక్తివిశేషమే తనకుప్రాణాధారముగ కాపాడుచుండఁగా జపతపోవిమర్శనాది విహితకృత్యములను నెఱవేర్చి కీర్తిఁగాంచిన గౌ న శ్రీవిక్టోరియామహారాజ్ఞిగారి గృహనిర్వాహనచరిత్రము కేవలహిం దేశోచితమే మనస్త్రీలకెట్టినీతిని నేర్పుచున్నది! దీనినిజదివెడుహిం స్త్రీలందఱును నీవిషయములను మఱువకుందురుగాక

## Treatment Of Girls In Persia.

### పర్షియాదేశపుబాలికలస్థితి

---

మనదేశమునకుఁ బశ్చిమదిక్కునఁ పర్షియా (పారసీక) మనఁబడు ముకలదు. అచటిజనులు బాలికలనధికముగాఁ ద్వేషింతురు. ఆదే శమందెవ్వని కేని పుత్రలాభముకలిగినచో నావార్తనాతనికి వినిపింపఁబో వ వారికాతఁడు విశేషబహుమతులనిచ్చి సన్మానించును పిల్లవానితల్లి ద్రులకు వారిబంధువులానందప్రదములగు శుభలేఖలనంపుటయేకాక శక్తికిఁదగినవస్తువులు వారికిబహుమతులిచ్చి విందులు వినోదములుచే దురు. కన్యకజన్మించినచో నీసంతోషకృత్యము లేమియుజరుగవు. యుకాదు ఇంటివారును బంధువులునుగూడ మిగులచిన్నఁబోయి తమ కగొప్పయాపదతటస్థించినట్లుందురు ఆఁడుపిల్లపుట్టినప్పటినుండియుఁ

యాప్తులను నిరుగుపొరుగువారలను నలువదిదినములవఱకును నేఁచునట్టు లంజేయును. అచట నెవరినైన మీకుఁ బిల్లలెందఱని ప్రశ్న వేసినచో వారు తమకుఁగల పుత్రుల సంఖ్యయే చెప్పెదరు. కాని పుత్రికలను లెక్కింపరు. దానికారణమేమనఁ బిల్లమనయింటనుండక పరగృహమునకరుగుననియు, కొమారుఁడు మనవద్దనే యుండి వృద్ధాప్యమునం దుపచారములు చేయుననియుఁ జెప్పుదురు. తల్లియుఁ గొమారునినే మిగుల గారవించును. వానికిఁ దురంచుటకు మొగ్గని మెత్తవేయును, కొంచమ మునను నేడువనియ్యక నయ్యెలలోనుంచి యూపుచుఁ బాటలుపాడును. బాలికనునామె యట్లు పాలింపక దాని నొకనులకత్రాటితొట్టిలలో నిడియుంచి యది యేడ్చినను వినిపించుకొననట్టుండును. దినమునకు రెండుమూఁడుసార్లు పాలుమాత్రమిచ్చును. తండ్రికొన్ని నెలలవఱకు కొమార్తెనుగన్నెత్తియయినం జూడఁడు. ఆపిల్లపాపట నేర్చినపిదప దన బాలలీలచే నింటఁగలవారి మనసుల నాకర్షించిన నాకర్షించునేగాని లేకుండిననది యాఁడుజన్మమెత్తినదోషమువే సింటిగలవారికందఱకు నయిష్టురాలైయుండును.

బాలికలకకడ కట్టుకొనుటకు వస్త్రములియనియ్యరు దానితలకు మాత్రమొక తెల్లనిగుడ్డ కట్టియుంచుదురు. పురుషశిశువునకు నామకరణము చేయునపుడు గొప్పయుత్సవము చేయుదురు. స్త్రీశిశువునకు నామకరణము చేయునపుడొకముసలమ్మను మాత్రమే పిలుతురు. ఆవృద్ధాంగన పిల్ల చెవియొద్ద తననోటినిఁ జేర్చి యో కన్యకా! నీపేరిది, యని పేరుచెప్పును. పారసీకస్త్రీల పేళ్లు విననింపుగా నుండును. అంతారా! అనను కుతరిము; గుశాల్ అనకముబాంబ, ఆల్‍మాస్, అనగ నారింజ, జోహార్, అనవసంతమ్మ; శమ్సు; అనభాసకరమ్మ

అచటివారు బాలికలను గౌరవించి వానికి నాటవస్తువులనిచ్చుటలేదు

ఆదేశమునందింట బాలికలాడుకొనఁదగిన బొమ్మరిండ్లుగాని యాటసామానులుగానియుండవు. అచటి మాతలకుఁ బిల్లలయాటలుపాటలుమిగులవిసుగును బుట్టించునుగాన వారలమపిల్లలెంతమాత్రమల్లరిచేసినను శిక్షించెదరు. బాలికలచట యాడునదిగచ్చకాయల మాటయే!

బాలికకాఱుసంవత్సరములు గడచినతోడనే యంతఃపురవాసమున కర్హురాలగును అప్పటినుండి యాకన్యయింటిపనినేర్చుకొనును ఆరాణివాసమునందాపిల్లకు దారముతోను పట్టుతోను ఊలుతోను బట్టలపైని పూవులు దీగలు కుట్టుపనినేర్పుదురు ఆదేశస్త్రీలీపనియందు విశేషకుశలతగలవారయియుందురు.

బాలురకువిద్యనేర్చుకొనుటకచట పాఠశాలలులేవు. అందువలననచటివారు వారికివిద్యఁగఱపుటకై యింటనొక యుపాధ్యాయులనుంచుదురు బాలికలకు విద్యనేర్పుటకేవిధమయిన యేర్పాటులును లేవు స్త్రీలకువిద్య యనావశ్యకమని వారి తాత్పర్యము. ఒకానొకస్త్రీ విద్యనభ్యసించి ననుదన యాప్తపురుషులవద్దకు రాననుదమ ధర్మపుస్తకమును జదువగలిగినంత విద్యనేయభ్యసించును ఇంతకంటె నధికము చదువగలిగిన స్త్రీలచటలేరనుటయొకవింత కాదు. ఆదేశవాసులుస్త్రీలు విద్యనేర్చుటమిగులపరవృత్తక్షవపనియని యనుకొనెదరు పారసీకదేశములోని స్త్రీవిద్యాస్థితియు మనదేశములోని స్త్రీవిద్యాస్థితియు నొకరీతిగా దుస్థితిలోనున్నది. పారశీకదేశములోని పురుషులు విశేషవిద్వాంసులుకానందున వారికి విద్యవలన లాభములుదెలియక వారట్లుతలఁచుటసహజమే కాని, పరిపూర్ణవిద్వాంసులై యనేకపదవులనందియున్న యనేకపండితోత్తములచే మండితమగు మనదేశమునందును స్త్రీవిద్యనుగూర్చి యట్టితలంపేనేఁటివఱకుండుట మిగులనాశ్చర్యదాయకమును దుఃఖదాయకమును అయియున్నది.

భండార్-అచ్చమాంబ.